మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :258 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 16-02-2025 పేజీలు :4 వెల : 2రూ

## కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్‌డేట్..



తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ ఇంకా కంటిన్యూ అవుతోంది. ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేసిన సర్కారు.. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ-సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ-సేవలో తిరిగి అప్లయ్ చేసుకుంటున్నారు. ఈ తరుణంలో కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఇప్పట్లో నూతన రేషన్ కార్డులు లేనట్లేనని తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు ఇప్పుడు చూద్దాం..ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవనుందని తెలుస్తోంది. అయితే కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర ప్రక్రియ అని, మీ-సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు.

## కేసీఆర్‌పై కక్షతోనే రైతులకు ఇబ్బందులు.



ఖమ్మం, ఫిబ్రవరి 15: రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితవ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బంకచర్ల ప్రాజక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని.. బంకచర్లకు కేంద్రం అనుమతి ఇస్తే మన పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి కనీసం ఈ ఏడాది కాలంలో తట్టెడు మట్టి పోయలేదన్నారు.

## రేవంత్ రెడ్డిను చూసి సమాజం తలదించుకుంటోంది

సిద్దిపేట : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేటలో లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మోదీ ఒక వర్గానికి, సమాజానికి చెందిన వారు కాదు.. ప్రజలందరి మనిషి. ప్రపంచ ఖ్యాతి కలిగిన వ్యక్తి అని తెలిపారు. మోదీపై గతంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఇలాగే అవాకులు, చెవాకులు పేలారని అన్నారు. రాహుల్‌కు పట్టిన గతే రేవంత్‌కు పట్టడం ఖాయమని హెచ్చరించారు. మోదీని విమర్శిస్తే, పేరు వస్తుందని రేవంత్ అనుకుంటున్నారని లక్ష్మణ్ విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన తప్పుల తడకగా మారిందని లక్ష్మణ్ విమర్శించారు. మైనార్టీ బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనమంటే మైనార్టీలతో కూడిన బీసీ కులజాబితా అని చెప్పారు. ముస్లింలను బీసీలో చేర్చి.. ఓట్ల కోసం రేవంత్



పాకులాడుతున్నారని మండిపడ్డారు. మత ప్రాతపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని చెప్పారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలకు తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారని చెప్పారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని లక్ష్మణ్ హెచ్చరించారు.

2లో

## తెలంగాణలో మరోసారి కులగణన సర్వే



హైదరాబాద్, ఫిబ్రవరి 15: తెలంగాణలో మరోసారి కులగణన సర్వే మొదలుకానుంది. రేపటి (ఆదివారం) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెండో సారి కులగణన సర్వే ప్రారంభంకానున్న నేపథ్యంలో తెలంగాణ సర్కార్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి విడతలో కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు సర్వే కొనసాగనుంది. మూడు విధాలుగా వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఎన్యూమరేటర్లను పిలిపించుకునే ఛాన్స్ కూడా ఇచ్చింది. ఈ రోజు సాయంత్రం 4 గంటలకు జిల్లాల కలెక్టర్లతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. సర్వేపై కీలక సూచనలు చేసి టోల్ ఫ్రీ నంబర్‌ను సీఎస్ ప్రకటించనున్నారు. ఆన్ లైన్‌లో ఫామ్స్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు ఇచ్చే అవకాశం కూడా ఉంటుంది. నేరుగా మండల పరిషత్ కార్యాలయం వెళ్లి వివరాలు సమరించేందుకు అవకాశం ఉంది.

కాగా.. గత ఏడాది నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు మొదటి సారి కులగణన సర్వే నిర్వహించింది ప్రభుత్వం. బీసీ జనాభా లెక్కల కోసం ప్రభుత్వం ఈ కులగణన సర్వేను చేసింది. అందుకు సంబందించిన వివరాలను కూడా సర్కార్ బయటపెట్టింది. ఈ సర్వేలో 3 కోట్ల 54 లక్షల పై చిలుకు మంది తమ వివరాలను నమోదు చేసుకున్నట్లు ప్రభుత్వం వివరించారు. ఇది రాష్ట్ర జనాభాలో 96.9 శాతంగా నమోదు అయ్యింది. మరొక 3.1శాతం జనాభా కుటుంబ సర్వేలో పాల్గొనలేదని స్పష్టం చేసింది. అందులో ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు కూడా సర్వేలో వివరాలు నమోదు చేసుకోలేదని వెల్లడించింది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నేతలు ఈ సర్వేలు వివరాలు నమోదు చేసుకోలేదు. 3.1 శాతం ప్రజలు వివిధ కారణాలతో ఈ సర్వేలో పాల్గొనలేదు. దీనిపై సమగ్రంగా వివరాలు వచ్చి తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ముందు్న వెళ్లాలనే డిమాండ్లు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కులగణన సర్వే చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా రేపటి నుంచి సర్వే ప్రారంభంకానుంది. దాదాపు 12 రోజుల పాటు సర్వేను జరుగనుంది. కులగణన సర్వేలో పాల్గొనని వారు మరోసారి వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఇచ్చింది సర్కార్.

## రేవంత్ ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి విసుర్లు



నల్గొండ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ప్రాధాన్యం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. ఇవాళ(శనివారం) నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి: రాహుల్



న్యూఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను భారత్ అందిపుచ్చుకోవడం లేదని, వట్టి మాటలతో ప్రయోజనం ఉండదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. డ్రోన్లు, ఏఐ వంటి కొత్త సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు మనకు బలమైన పునాది కావాలని సూచించారు. డ్రోన్ సాంకేతికతను వివరిస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక వీడియోను ఆయన పోస్ట్ చేశారు. డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి. బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయి. డ్రోన్లు కేవలం సాంకేతికత మాత్రమే కాదు.. బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు. దీనిని గ్రహించడంలో ప్రధానమంత్రి మోదీ విఫలమయ్యారు. ఏఐపై ఆయన ప్రసంగాలకే పరిమితమవుతుంటే మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికతను సృష్టించి రాటుదేలుతున్నాయి. కొత్త సాంకేతికను అందిపుచ్చుకునేందుకు మనకు బలమైన పునాది కావాలి. వట్టి మాటలు కాదు" అని రాహుల్ అన్నారు.

2లో

# రేవంత్ రెడ్డిను చూసి సమాజంతలదించుకుంటోంది

ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్‌గా భావించి రేవంత్ ప్రభుత్వానికి కళ్లెం వేయాలని అన్నారు. మేధావులు ఆలోచన చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మణ్ కోరారు. రేవంత్ రెడ్డిను చూసి సమాజం తల దించుకుంటుందని విమర్శించారు. %ు%20 మ్యాచ్ ఆడిన కేసీఆర్‌కు పట్టిన గతే.. రేవంత్‌కూ పడుతుందని మండిపడ్డారు. 15 ఏళ్లల్లో ఢిల్లీలో మూడుసార్లు రాహుల్ డకౌట్ అయ్యారని విమర్శించారు. మోదీ తినే ఆహారాన్ని, వేసుకునే బట్టలను విమర్శిస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ వేల కోట్ల నిధులు ఇస్తున్నా.. ఇన్ని విమర్శలు చేస్తారా అని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


## రాజమ్మ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన .జంగా రాఘవరెడ్డి



కాజీపేట ఫిబ్రవరి 15నమస్తే హైదరాబాద్

పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ బోడగుట్ట కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తిరెడ్డి అమ్మ రాజమ్మ అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని ఆమె భౌతిక గాయానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయిల్ సీల్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి వారితోపాటు మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ గారు 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల శ్రీనివాస్ రెడ్డి ఇమ్మడి బాబు గంగుల రాజిరెడ్డి చిన్న సురేందర్ శివాజీ దొంగల కుమార్ రవి సాయి మహేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడగుట్ట గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గం నియామకం...



కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :కూకట్ పల్లి నియోజకవర్గం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ప్రకటించింది. నూతన అధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోహీర్ నాగరాజు యాదవ్, కోశాధికారిగా సదా మహేష్ లు ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఏ.మారుతి సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ లు శనివారం అందజేశారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలో రూపొందించుకొని కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని అల్లం నారాయణ సూచించారు.

## ఘనంగా శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

### వేడుకలకు హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి(నమస్తే హైదరాబాద్ ): పాలకుర్తి మండల కేంద్రంలోని సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా,ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి,సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని స్మరించుకున్నారు. సేవాలాల్ మహరాజ్ గారు బంజారా సమాజానికి గొప్ప మార్గదర్శకులుగా, సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవచేసిన మహానుభావులని వారు పేర్కొన్నారు. సేవాలాల్ ఆదర్శాలు, బోధనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, సమాజ సమగ్రాభివృద్ధికి ప్రేరణగా ఉంటాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

అనంతరం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితం




బోధనలు బంజారా సమాజానికి మాత్రమే కాకుండా, సమస్త మానవాళికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. సేవాలాల్ సిద్ధాంతాలు, సద్గుణాలు సమాజంలో సత్యం, ధర్మం, సమానత్వం స్థాపనకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, బంజారా ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మండలాల బంజారా నాయకులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ సద్గురు సంతు సేవాలాల్ జయంతి వేడుకలు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో శ్రీశ్రీ సద్గురు సంతు సేవాలాల్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ రాథోడ్, శ్రీను నాయక్, చందర్ నాయక్, లింగ నాయక్, బికోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహితులతో కలిసి జన్మదిన వేడుకలు-జరుపుకున్న నిమ్మల శోభన్ గౌడ్

నమస్తే హైదరాబాద్ : వలిగొండ మండలం నాతాళ్ళగూడెం గ్రామానికి చెందిన నిమ్మల శోభన్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. గ్రామంలో ఎవరికి ఆపద ఉన్నా తన వంతు సహాయంగా ఆదుకుంటున్న ఆయనను గ్రామస్థులు స్నేహితులు అభినందించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి: రాహుల్

దేశంలో ప్రతిభ కలిగిన ఇంజనీరింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో మనం విఫలమవుతున్నామని రాహుల్ అన్నారు. ఈ దిశగా ఒక స్పష్టమైన వ్యూహం అవసరమని, యువతకు ఉద్యోగాలు ఇవ్వడం, దేశాన్ని ముందుకు నడిపేందుకు దృఢమైన పారిశ్రామిక నైపుణ్యం అవసరమని సూచించారు. రాహుల్ గాంధీ ఇటీవల లోక్‌సభ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కూడా ఉత్పత్తి రంగంలో భారత్ నిలదొక్కుకోలేకపోయిందని అన్నారు. అందువల్లే చైనా ఇక్కడ మకాం వేసిందని అన్నారు. ఇప్పటికైనా తయారీ రంగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సి ఉందని సూచించారు. 'మేక్ ఇన్ ఇండియా' ఐడియా మంచిదే అయినా దాని ఫలితం కళ్లముందే ఉందన్నారు. 2014లో జీడీపీలో 15.3 శాతంగా ఉన్న మ్యాన్యుఫ్యాక్చరింగ్.. ఇవాళ 12.6 శాతంగా ఉందని, గత 60 ఏళ్లలో ఇది అత్యంత కనిష్టమని చెప్పారు. ప్రధానమంత్రిని తాను తప్పుపట్టడం లేదని, ఆయన ప్రయత్నించడం లేదని కూడా చెప్పనని, ఆయన ప్రయత్నించినా విఫలమయ్యారని చెప్పగలనని అన్నారు. "మొబిలిటీలో మార్పులకు నాలుగు టెక్నాలజీలు ప్రధానం. ఎలక్ట్రిక్ మోటార్స్, బ్యాటరీస్, ఆప్టిక్స్, వాటన్నింటికంటే టాప్‌లో ఏఐ ఉంటాయన్నారు. ఏఐ గురించి మాట్లాడేటప్పుడు అది సొంత ఏఐ కాకపోతే దానికి అర్థం లేదు. ఎందుకంటే అది డాటాపై ఆపరేట్ అవుతుంది. ఇవాళ మనం డాటాను చూస్తే, ప్రొడక్షన్ సిస్టమ్ నుంచి వచ్చే ప్రతి సింగిల్ డాటా చైనాదే" అని రాహుల్ అన్నారు.

## టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షుడిగా చింత నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక





దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలో టాటా మ్యాజిక్ యూనియన్ శనివారం నూతన అధ్యక్షుడిగా చింత నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షుడిగా మామిడి సైదులు, కార్యదర్శిగా పంగా వెంకన్న, బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చింత నరేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సులు పెట్టి, టాటా ఏసీ మ్యాజిక్ బండ్లు నడవడం చాలా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు, ఫ్రీ బస్సులు పెట్టి ఎవరు కూడా టాటా మ్యాజిక్ బండ్లు ఎక్కతలేరని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం మాకు జీవన ఉపాధి కల్పించాలని కోరారు, కనీసం ఫైనాన్స్ వెళ్లక మాకు చాలా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం టాటా మ్యాజిక్ బాధలు కష్టాలు చూసి సరైన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో, మాజీ అధ్యక్షుడు రెడ్డి రాజుల ఎల్లప్ప, పసుపులేటి సోమన్న, బస్వా భాస్కర్, జోగు నవీన్, మాజీ ఉపాధ్యక్షుడు శిరవేరి సంపత్, ఈదునూరి అనిల్, దుద్దుల భాస్కర్, మంద సంతోష్, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ మహారాజ్



నమస్తే హైదరాబాద్ : బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు అని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. నవాబుపేట్ మండలం కేశేపల్లి తండాలో నిర్వహించిన సొంత సేవలాల్ మహారాజ్ 286 వేడుకల్లో ఎమ్మెల్యే యాదయ్య పాల్గొని మాట్లాడారు. బంజారా లో సామాజిక ఆధ్యాత్మిక చైతన్యాన్ని దేశభక్తిని నింపిన మహానీయుడు అని సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జయరాం ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ పిఏసిఎస్ చైర్మన్ పోలీస్ రామిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



నమస్తే హైదరాబాద్ : ఇటీవలే వెన్ను నొప్పితో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని హైదరాబాద్ లోని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్యం పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, తదితరులు, పాల్గొన్నారు.

## సిఎంఆర్ఏఫ్ చెక్కును అందజేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన సమినా బేగం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహనిధికి దరఖాస్తు చేరుకున్నారు. మంజూరైన నగదు రూ. 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి శనివారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఆయన చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,ఎండి . ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, శ్రీమన్నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## మాజీ వార్డ్ మెంబర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 15: తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ చింతకుంట్ల యాకయ్య ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి న మరణించడంతో శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు 10,000/- (పదివేల రూపాయలు) ఆర్థికసాయం అందజేశారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండగాని రాముడు వైస్ ఎంపీ మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం తడకమల్ల రవికుమార్ ఇరుగు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండలంలో 34,555 మంది ఓటర్లు-ఎంపీడీవో శేష్ కుమార్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 15: తుంగతుర్తి మండల వ్యాప్తంగా 34,555 మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో శేష్ కుమార్ శనివారం తెలిపారు. మండల వ్యాప్తంగా 12 ఎంపీటీసీ స్థానాల్లో 34,555 ఓటర్లకు గాను మహిళలు 17,273, పురుషులు 17,282 మంది ఓటర్లు ఉన్నట్లు, మొత్తం 60 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో గొట్టిపర్తి, వెంపటి, బండరామారం, రామన్నగూడెం, తుంగతుర్తి-1, తుంగతుర్తి-2, గానుగుబండ, రావులపల్లి, కొత్తగూడెం, అన్నారం, వెలుగుపల్లి, సంగెం ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 15:** బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టిసెల్ అధ్యక్షులు జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం గుడి తండా గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తుంగతుర్తి మండల ఎస్టిసెల్ అధ్యక్షులు నాగు నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీర నాయక్,బానోత్ వెంకన్న నాయక్,అంగోతు వెంకన్న, బి ఆర్ యస్ మండల నాయకులు లకావత్ రవి నాయక్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు తేజ నాయక్, రెడ్యానాయక్,పూల నాయక్,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీను నాయక్,సురేష్,సాయి, నాగు నాయక్,లాలు, సైదా,ప్రతాప్ అంగన్వాడీ టీచర్లు రజిత,



సుజాత, మహిళ నాయకురాలు పార్వతి జ్యోతి, రోజ,వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వైన్స్ లో బీర్లకు ...రెక్కలు

## సీసపై పెరుగుతున్న ఎమ్మార్పీ రేట్లు లేకున్నా... ఎక్కువ ధరలకు అమ్మకాలు. పట్టించుకోని... ఎక్సైజ్ అధికారులు అంటున్న మందు ప్రియులు.




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 15: బీర్లపై రేట్లు పెరుగుతున్నాయని వాట్సాప్ లోనే చెక్కర్లు కొడుతుండగా ఏకంగా మండల కేంద్రంలోని పలు వైన్స్ లో ఇష్ట రాజ్యాంగ సీసా పై ఎమ్మార్పీ రేట్లు ఎక్కువ లేకున్నా పెరిగిందని చెబుతూ అదనంగా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని మందు ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడిగిన వారికి పాత రేట్లు... అడగని వారికి కొత్త కొత్త రేట్లు అని చెబుతూ దండుకుంటున్నారు. ఒక్కొక్క బీరుకు 30 నుంచి 40 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు. ఈ దందా జరుగుతున్న మాకేంటి సంబంధం.. అని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో వైన్స్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా అమ్ముతున్నారు. దీనికి తోడు గ్రామాల్లోని బెల్ట్ షాపులు ఏకంగా 50 రూపాయలు ఒక్కొక్క బీరుపై అదనంగా తీసుకుంటున్నారని విమర్శలు చేస్తున్నారు. జరుగుతున్న సంఘటనపై జిల్లా ఎక్సైజ్ కారులు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వైన్స్ షాపులపై పర్యవేక్షణ చేసి కేసులు నమోదు చేయవలసిన అవసరం ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సంఘటనపై వివరణ కోరితే ఎక్సైజ్ అధికారులు సెల్ఫోన్ లేపకపోవడం గమనార్హం.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడు

**సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయం**

**సేవాలాల్ మహారాజును స్ఫూర్తిగా తీసుకొని బంజారాలు ముందుకు సాగాలి**

**బంజారాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది**

**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**


కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని పురస్కరించుకొని శనివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్స్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, సేవాలాల్ మహరాజ్ జయంతి పురస్కరించుకుని ఫిబ్రవరి 15న సెలవు దినంగా తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 2024లో ప్రకటించిందని గుర్తు చేశారు. సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారని, సంత్ సేవాలాల్ మహరాజ్, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ మూర్తిగా నిలిచారన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా



జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారని,. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యిందన్నారు. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు. సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, రేష్మ, ఏం సి మెంబర్ పనింద్ర, గిరిజన సంఘ నాయకులు రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్, ధర్మ నాయక్, జిల్లా నాయకులు చిరంజీవి, శివ నాయక్, భాష, శివ, శ్రీను, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, నితిన్ గౌడ్, నజీర్ బాయ్, అక్బర్ బాయ్, గిరి నాయుడు, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభాస్ స్పిరిట్ మూవీలో ఛాన్స్ కోసం అప్లై చేసిన హీరో.



రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. కల్కి సినిమా తర్వాత ప్రభాస్ వరుస సినిమాలను లైనప్ చేశారు. సలార్, కల్కి హిట్స్ తర్వాత ప్రభాస్ సినిమాల పై అంచనాలు పెరిగిపోయాయి. ప్రస్తుతం రాజాసాబ్, సలార్ 2, కల్కి 2, హనురాఘపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. వీటితో పాటు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ అనే సినిమా చేస్తున్నాడు. చేసింది తక్కువ సినిమాలే అయినా సందీప్ రెడ్డికి విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. అర్జున్ రెడ్డి సినిమాతో దర్శకుడిగా తన కెరీర్ మొదలు పెట్టిన సందీప్. తొలి సినిమాతోనే భారీ హిట్ అందుకున్నాడు. ఆ తర్వాత హిందీలోకి అడుగుపెట్టాడు. అక్కడ అర్జున్ రెడ్డి సినిమాను రీమేక్ చేసి హిట్ అందుకున్నాడు.ఇక యానిమల్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నాడు. రణబీర్ కపూర్, రష్మిక మందన్న కలిసి నటించిన ఈ సినిమా భారీ హిట్ తో పాటు కలెక్షన్స్ కూడా రాబట్టింది. ఈ సినిమా హిందీలో రూ. 900కోట్లకు పైగా వసూల్ చేసి నయరికార్డ్ క్రియేట్ చేసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు స్పిరిట్ పనుల్లో బిజీగా మారాడు. ప్రభాస్ ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా స్పిరిట్ చిత్రయూనిట్ ఓ ప్రకటనను విడుదల చేసింది.స్పిరిట్ సినిమాలో నటించే నటీ నటుల గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అన్ని వయసుల పురుషులు, మహిళలు%ఔ% సినిమా, నాటకరంగ నేపథ్యం ఉన్నవారు కావలెను అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దీని పై టాలీవుడ్ హీరో మంచు విష్ణు స్పందించారు . యో%ఔ% నేను కూడా ఈ సినిమాకు అప్లై చేశాను%ఔ% ఏం జరుగుతుందో చూడాలి అని విష్ణు ట్వీట్ చేశారు. అని విష్ణు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈపోస్ట్ పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాగా విష్ణు హీరోగా కన్నప్ప సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ చిన్న పాత్రలో కనిపించనున్నారు. ఇటీవలే ప్రభాస్ లుక్ ను రిలీజ్ చేశారు.

# పట్టుమని పాతికేళ్లు లేవు.. 20 ఫోర్లు, 3 సిక్సర్లతో బౌలర్ల భరతం పట్టాడు..



హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో 21 ఏళ్ల యువ ఆటగాడు ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపోయేలా చేశాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి.. తన జట్టుకు మంచి విజయాన్ని అందించాడు. ఆ ఆటగాడు మరెవరో కాదు.. బ్రియాన్ బెన్నెట్. ఈ జింబాబ్వే యువ ఓపెనర్.. ఐర్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో అద్భుత సెంచరీ సాధించాడు. బెన్నెట్ తన బ్యాట్‌తో ఏకంగా 169 పరుగులు చేశాడు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో జింబాబ్వే 299 పరుగులు చేసింది. 103 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు బెన్నెట్.బెన్నెట్ తన ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు, 20 ఫోర్లు బాదేశాడు. అంటే అతడు తన ఇన్నింగ్స్‌లో బౌండరీల రూపంలోనే 98 పరుగులు చేశాడు. బెన్నెట్ ఒక్కడే కాదు.. కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ కూడా అర్ధ సెంచరీ సాధించాడు. అతడు 61 బంతుల్లో 66 పరుగులు చేశాడు. జింబాబ్వే మిడిల్ ఆర్డర్ మాత్రం విఫలమైంది. సికందర్ రాజా 8 పరుగులు చేయగా, మాధవీరే కూడా 8 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే ఎర్విన్, బెన్నెట్ కారణంగా జింబాబ్వే 299 పరుగుల గౌరవ ప్రదమైన స్కోర్ చేయగలిగింది. బ్రియాన్ బెన్నెట్ రికార్డు.. ఐర్లాండ్‌పై బ్రియాన్ బెన్నెట్ 169 పరుగులు చేసి అరుదైన రికార్డు సృష్టించాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ వన్డేలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడైన జింబాబ్వే ఆటగాడిగా నిలిచాడు. ఈ ప్రపంచ రికార్డు ఇంతకముందు పాల్ స్టిర్లింగ్ పేరిట ఉంది. ఈ ఐరిష్ ఆటగాడు కేవలం 20 సంవత్సరాల 4 రోజుల వయసులో 150 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. దీంతో ఇప్పుడు ఆ రికార్డును బెన్నెట్ బద్దలు కొట్టాడు. జింబాబ్వే తరపున వన్డే సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా కూడా బ్రియాన్ బెన్నెట్ సాధించాడు. ఈ ఆటగాడు 21 సంవత్సరాల 96 రోజుల వయసులో సెంచరీ కొట్టాడు.

# ప్రతి రోజూ గుమ్మడి గింజలు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మీకు తెలుసా..?

గుమ్మడి గింజల్లో ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ కె, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఐరన్, జింక్ వంటి పోషకాలు వీటిలో అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి.రోగనిరోధక శక్తిగుమ్మడి గింజలు మన రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడతాయి. ఫ్రీ రాడికల్స్ అనేవి మన శరీరంలో ఉత్పత్తి అయ్యే హానికరమైన కణాలు. ఇవి క్యాన్సర్, గుండె జబ్బులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. గుమ్మడి గింజలు తినడం వల్ల ఈ వ్యాధుల నుండి మన శరీరాన్ని కాపాడుకోవచ్చు.కండరాలకు మేలు

గుమ్మడి గింజలు కండరాల రిపేర్ కు కూడా సహాయపడతాయి. వ్యాయామం చేసిన తర్వాత వీటిని తినడం వల్ల కండరాలు త్వరగా కోలుకుంటాయి. వీటిలో ఉండే మెగ్నీషియం కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది.సరైన నిద్ర

గుమ్మడి గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది నిద్రను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. ట్రిప్టోఫాన్ అనేది సెరోటోనిన్ అనే హార్మోన్ గా మారుతుంది. ఇది మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి, నిద్రను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు గుమ్మడి గింజలు తింటే మంచి నిద్ర వస్తుంది.గుండె ఆరోగ్యంగుమ్మడి గింజలు గుండెకు కూడా చాలా మంచివి. వీటిలో ఉండే మెగ్నీషియం, పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.అంతకాకుండా వీటిలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. దీనివల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది.జీర్ణక్రియకు సహాయంగుమ్మడి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఫైబర్ మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.ఎలా తినాలి..?



గుమ్మడి గింజలను పచ్చిగా తినవచ్చు. లేదా ఎండబెట్టి పొడి చేసి సలాడ్లో కలుపుకొని కూడా తినవచ్చు. కొంతమంది వీటిని వేయించి కూడా తింటారు.ఎంత తినాలి..?గుమ్మడి గింజలు ఆరోగ్యానికి మంచివే కానీ వాటిని మితంగానే తీసుకోవాలి. రోజుకు 5 గ్రాముల కంటే ఎక్కువ తినకూడదు. ఎక్కువ తింటే బరువు పెరిగే అవకాశం ఉంది.ఎవరు తినకూడదు..? ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డైటీషియన్ ని సంప్రదించిన తర్వాతే గుమ్మడి గింజలు తినాలి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు వైద్యుల సలహా లేకుండా గుమ్మడి గింజలు తీసుకోకూడదు.

# 248 కిలోమీటర్ల మైలేజ్‌తో నయా ఈవీ స్కూటర్.



క్లీన్ టెక్ స్టార్టప్ సింపుల్ ఎనర్జీ తన సింపుల్ వన్ ఎలక్ట్రిక్ స్కూటర్‌కు సంబంధించిన కొత్త వెర్షన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది . సింపుల్ వన్‌కు సంబంధించిన జెన్ 1.5 వెర్షన్ ఐడీసీలో 248 కిలోమీటర్ల విస్తరించిన సర్టిఫైడ్ పరిధిని కలిగి ఉంది. సింపుల్ వన్ జెన్ 1 స్కూటర్ 212 కిలోమీటర్ల పరిధి అందిస్తుంటే తాజా అప్‌డేట్ జెన్ 1.5 248 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. అలాగే యాప్ ఇంటిగ్రేషన్, నావిగేషన్, అప్‌డేటెడ్ రైడ్ మోడ్‌లు, పార్క్ అసిస్ట్, ఓటీఏ అప్‌డేట్స్, బ్రేకింగ్, ట్రిప్ హిస్టరీ %ఁ% స్టాటిస్టిక్స్, అనుకూలీకరించిన డాష్ థీమ్‌లు, ఫైండ్ మై వెహికల్ ఫీచర్, రాపిడ్ బ్రేక్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్, ఆటో బ్రైట్‌నెస్ వంటి కొత్త ఫీచర్లతో ఆకట్టుకుంటుంది. అలాగే ఈ స్కూటర్ ఇప్పటికే సింపుల్ ఎనర్జీ షోరూమ్‌లలో అందుబాటులో ఉంటుంది. అయితే ప్రస్తుత సింపుల్ వన్ యజమానులు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ల ద్వారా స్కూటర్ తాజా వెర్షన్‌ను కొనుగోలు చేసే అవకాశం ఇచ్చారు. సింపుల్ వన్ జెన్ 1.5 ధరను జెన్ 1 ధర మాదిరిగానే రూ.1,66,000 (ఎక్స్-షోరూమ్, బెంగళూరు)గా ప్రకటించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..